గిరిజనులనా.. ఇంత నిర్లక్ష్యం



● గత నెల 15న మెళియాపుట్టి మండలంలోని కొండ శిఖరు గ్రామమైన దబ్బగూడకు చెందిన సవర లక్ష్మి అనే ఏడు నెలల గర్భిణికి కడుపులో నొప్పి వచ్చింది. ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఆమెను ఆస్పత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు నానా ఇబ్బందులు పడ్డారు. డోలీలో మోసుకుంటూ పెద్దకేదారి జంక్షన్‌కు తీసుకువచ్చి.. అక్కడ నుంచి వాహనంలో టెక్కలి ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. ఏ మాత్రం ఆలస్యం చేసినా కడుపులో శిశువుతోపాటు తల్లికి ప్రమాదం జరిగేదని వైద్యులు చెప్పినట్లు లక్ష్మి కుటుంబసభ్యులు తెలిపారు.

● గతేడాది నవంబరు 10న మెళియాపుట్టి మండలం అడ్డివాడ గ్రామానికి చెందిన చంద్రమ్మ అనే గర్భిణి టెక్కలి ప్రభుత్వ ఆస్పత్రిలో బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డను ఆస్పత్రి నుంచి ప్రైవేట్ వాహనంలో ముఖలింగాపురం వద్దకు కుటుంబసభ్యులు తీసుకొచ్చారు. అక్కడ నుంచి కొండపైన ఉన్న అడ్డివాడకు వెళ్లేందుకు రోడ్డు లేకపోవడంతో డోలీ కట్టి తల్లీబిడ్డను మోసుకెళ్లారు.

● గతేడాది అక్టోబరు 15న ఇదే మండలంలోని కొండ శిఖర గ్రామం కేరాశింగికి చెందిన గొడ్డారు తనూజ అనే గర్భిణిని ప్రసవం కోసం ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తనూజను నాలుగు కిల్లోమీటర్లు నడిపించి ముఖందుపురం వద్దకు తీసుకువచ్చారు. అక్కడ నుంచి వాహనంలో టెక్కలి అసుపత్రికి తీసుకువెళ్లి ప్రసవం చేయించారు.

● అధ్వానంగా గిరిశిఖర గ్రామాల రోడ్లు
● అత్యవసరమైతే డోలీలోనే తరలింపు
● ఇప్పటికీ పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం
● పాత పనులనే కొత్తవిగా చూపించి బిల్లులు
● కొన్నిచోట్ల సగంలోనే నిలిచిన వైనం
● అటవీశాఖ అనుమతులు లేవని కొత్త మెలిక

(మెళియాపుట్టి)

మెళియాపుట్టి మండలంలోని కొండశిఖర గ్రామాలకు రోడ్లు లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొండలను దిగి మైదాన ప్రాంతాలకు చేరుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు. ముఖ్యంగా గర్భిణులను, అనారోగ్యానికి గురైన వారిని ఆస్పత్రులకు తీసుకెళ్లే సమయంలో వారి బాధలు వర్ణనాతీతం. డోలీల్లో మోసుకుంటూ కొండలు దిగి ఆస్పత్రులకు తరలిస్తున్నారు. రహదారులు లేక నరకం చూస్తున్నామని, అయినా పాలకులు పట్టించుకోవడం లేదని గిరిజనులు వాపోతున్నారు. కొండశిఖర గ్రామాలైన కేరాశింగి, గూడ, అడ్డివాడ, చందనగిరి గ్రామాలకు రోడ్లు వేసేందుకు 2012లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అటవీశాఖ మంత్రి శత్రుశర్ల విజయరామరాజు అటవీ అనుమతులు ఇచ్చారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో ముందుగా జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. అదే విధంగా కొండపైన ఉన్న రాళ్ల బాస్కెటింగ్ చేసి మట్టి పనులు పూర్తిచేశారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ జంగిల్ పనులు చేపట్టి బిల్లులు చేసుకున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారులను నిర్మించకపోవడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం ఈ పనులపై నిర్లక్ష్యం చేస్తోంది. పైగా అటవీశాఖ అనుమతులు లేవంటూ కొత్త మెలిక పెడుతుండడంతో పనులపై సందిగ్ధత నెలకొంది.



పూర్తికాని చందనగిరి రోడ్డు పనులు

బిల్లులే.. పనులు లేవు

కొండశిఖర గ్రామాల రోడ్డు పనులను వైసీపీకి చెందిన ఓ మహిళా నేత బంధువులు దక్కించుకున్నారు. వారు పనులు చేయకపోయినా బిల్లులు చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇంజనీరింగ్ అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. గతంలో చేసిన పనులనే మళ్లీ చేసినట్లు చూపించి బిల్లులు చేయించుకుంటున్నట్లు విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం రూ.5.42కోట్ల నిధులు మంజూరైనా అరకొర పనులే చేపడుతున్నారు. కేవలం మట్టిపై పిండిరాయి వేసి వదిలేస్తున్నారు తప్ప పూర్తిస్థాయిలో పనులు చేపట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి.

ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు

● గత టీడీపీ ప్రభుత్వం రూ.90లక్షలతో ముఖలింగాపురం జంక్షన్ నుంచి అడ్డివాడ గ్రామానికి జంగిల్ పనులు చేసి మట్టి రోడ్డు వేసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.30కోట్లు మంజూరు చేసింది. కొంతభాగమే సీసీ రోడ్డువేసి వదిలేయడంతో గ్రామస్థులు ఇటీవల ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేశారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో పనులు చేస్తారో లేదోనని ఆందోళన చెందుతున్నారు.

● చందనగిరి గ్రామానికి రోడ్డు వేసేందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.80 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం మొదటి ఏడాది రూ.1.10కోట్లు కేటాయించింది. దీంతో కాంట్రాక్టర్ మళ్లీ పనులు చేసి బిల్లులు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ఏడాది డిసెంబరులో రూ.1.30 కోట్లు నిధులు మంజూరు చేసింది. దీంతో కొంత మేరకే సీసీ రోడ్డును నిర్మించారు.

● కేరాశింగి గ్రామానికి టీడీపీ ప్రభుత్వం రూ.90లక్షలు మంజూరు చేసింది. వైసీపీ ప్రభుత్వం 2020లో రూ.1.10కోట్లు, మళ్లీ గత ఏడాది డిసెంబరులో రూ.92లక్షలు మంజూరు చేసి రోడ్డు పనులు ప్రారంభించింది. ఈ పనులు సగంలోనే ఆగిపోయాయి.

● కేరాశింగి-గూడ రోడ్డు కోసం రూ.1.50కోట్లు విడుదల చేశారు. అయితే ప్రస్తుతం మట్టి పనులు చేసి వదిలేయటంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.



ఎన్నికల ముందే హడావుడి

ఎన్నికల ముందే రోడ్డు పనులు చేస్తామంటూ రాజకీయ నాయకులు హడావుడి చేస్తారు. మా గ్రామానికి ఇటీవల ఎమ్మెల్యే రెడ్డిశాంతి వచ్చారు. రోడ్డు పనులు పూర్తిచేసిన తరువాతే మళ్లీ ఓట్ల కోసం వస్తానని చెప్పారు. పనులు సగంలోనే వదిలేశారు.

- రామారావు, అడ్డివాడ



సగంలోనే వదిలేశారు

మా గ్రామ రహదారి పనులను సగంలోనే వదిలేశారు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా పనులు పూర్తి చేయాలి. నిధులు ఖర్చుచేస్తున్నా పనులు కనిపించడం లేదు. రహదారి లేక మా బతుకులు మారడం లేదు.

- సవర రమేష్, కేరాశింగి



ఇబ్బందులు పడుతున్నాం

మా గ్రామ రోడ్డు పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియడం లేదు. మట్టిపై పిండిరాయి వేసి వదిలేశారు. సగం పనులతో ఇబ్బందులు పడుతున్నాం. మళ్లీ ఇప్పుడు అటవీశాఖ అనుమతులు లేవని తెలుపుతుండడంతో పనులు జరుగుతాయో లేదోనని భయమేస్తోంది.

- జి.రామయ్య, కేరాశింగి

పనులు పూర్తి చేస్తాం

కొండ శిఖర గ్రామాల్లో రహదారుల పనులు చేయిస్తాం. ప్రస్తుతం అటవీశాఖ అనుమతులు లేవని తెలుపుతుండడంతో గతంలో ఇచ్చిన అనుమతులు పరిశీలిస్తాం. త్వరలో పనులు పూర్తి చేస్తాం.

- శిమ్మన్న, డీఈఈ, ఐటీడీఏ

సర్పంచ్‌ల గృహనిర్బంధం

● అసెంబ్లీ ముట్టడికి వెళ్లొద్దంటూ నోటీసులు

జి.సిగడాం/ఆమదాలవలస, ఫిబ్రవరి 5: జిల్లాలో సర్పంచ్‌లను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. పంచాయతీల విధులు, నిధులు, హక్కుల సాధన కోసం రాష్ట్ర సంఘం పిలుపుమేరకు మంగళవారం అసెంబ్లీ ముట్టడికి సర్పంచ్‌లంతా సన్నద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం ముందస్తుగా పోలీసులు ఎక్కడికక్కడ సర్పంచ్‌లను కట్టడి చేశారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లొద్దు అంటూ నోటీసులు జారీ చేశారు. జి.సిగడాం మండలం మదుపాం సర్పంచ్, సంఘం రాష్ట్ర కార్యదర్శి బోగాది అప్పలనాయుడు, ఆమదాలవలస మండలం శ్రీనివాసచార్యులుపేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు, తదితరులు పోలీసులు గృహ నిర్బంధించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ.. తమ హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. హక్కుల సాధన కోసం పోరాటం ఆగదని స్పష్టం చేశారు. 'పంచాయతీలకు సంబంధించి 16 డిమాండ్‌లు పరిష్కరించాలి. పంచాయతీలకు రావాల్సిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం సొంతానికి వాడుకున్న సుమారు రూ.10వేల కోట్ల ఉపాధి హామీ నిధులను సర్పంచ్‌ల ఖాతాల్లో జమచేయాలి' అని డిమాండ్ చేశారు. గృహ నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.





సర్పంచ్‌లు అప్పలనాయుడు, గౌరీపతికి నోటీసులు ఇస్తున్న పోలీసులు

ఇళ్ల రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలి

● కులగణన సర్వే, ఆరోగ్యశ్రీ లక్ష్యాలను చేరుకోవాలి
● కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ ఆదేశం

కలెక్టరేట్, ఫిబ్రవరి 5 : పేదలందరికీ ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జేసీ నవీన్‌తో కలిసి తహసీల్దార్లు, ఎంపీడీవోలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'క్షేత్రస్థాయిలో ఇబ్బందులు లేకుండా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయాలి. ఏ ఒక్క సచివాలయంలో కూడా జీరో రిజిస్ట్రేషన్స్ ఉండరాదు. సాంకేతిక సమస్యలు ఉంటే జిల్లా రిజిస్ట్రార్‌తో సమన్వయం చేసుకోవాలి. కులగణన సర్వే జిల్లాలో 85 శాతం పూర్తయింది. మిగిలిన 15 శాతం త్వరగా పూర్తి చేయాలి. తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఒక్కో మండల పరిధిలో కనీసం 200 కుటుంబాల సమాచారాన్ని స్వయంగా పరిశీలించి నివేదించాలి. జిల్లాలో ఇంకా 1.72 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాల్సి ఉంది. వీటితో పాటు ఆయుష్మాన్ కార్డుల పంపిణీని కూడా మూడు రోజుల్లో శతశాతం పూర్తి చేయాలి. అందరి ఫోన్లలో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలి. 15వ ఆర్థిక సంఘం నిధులు సిద్ధంగా ఉన్నాయి. ఈ గ్రామ్ స్వరాజ్ వెబ్‌సైట్‌లో బిల్లులను అప్‌లోడ్ చేయాలి. ఎన్నికల విధుల్లో భాగంగా ఆయా శాఖల సిబ్బంది వివరాలను ఎన్నికల పోర్టల్‌లో త్వరగా అప్‌లోడ్ చేసి నివేదిక సిద్ధం చేయాల'ని కలెక్టర్ ఆదేశించారు. తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేశారు.

సమావేశంలో సీపీవో ప్రసన్నలక్ష్మి, జడీ సీఈవో వెంకటరామన్, డీపీవో రవికుమార్, డీఆర్డీఏ పీడీ విద్యాసాగర్, జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావు, ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, వ్యవసాయాధికారి శ్రీధర్, డ్వామా పీడీ చిట్టిరాజు, వంశధార ఎస్ఈ డోల తిరుమలరావు, సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, మెప్మా పీడీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్

'స్పందన'కు హాజరు కావాల్సిందే

స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులందతా తప్పక హాజరు కావాల్సిందేనని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. సోమవారం జిల్లాపరిషత్ సమావేశం మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 250 వినతులను స్వీకరించారు. స్పందనలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వినతులు వేగవంతంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసు కోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్ర మంలో జేసీ నవీన్, ఉప కలెక్టర్ రామ్మోహన్‌రావు, ప్రత్యేక ఉప కలెక్టర్ దొరబాబు, కొవ్వాడ ఉప కలెక్టర్ పద్మావతి, ఉద్యానశాఖ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.



పోలీసులకు పట్టుబడిన నిందితులు, గంజాయి

42 కిలోల గంజాయి స్వాధీనం

● పలాస రైల్వేస్టేషన్‌లో ఇద్దరు అరెస్టు

పలాస, ఫిబ్రవరి 5: పలాస రైల్వేస్టేషన్‌లో గంజాయి అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇప్పటికే అధికారులు అనేకసార్లు దాడులు నిర్వహించి ప్రయాణికుల వద్ద అధిక మొత్తంలో గంజాయి పట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. తాజాగా ఆదివారం రాత్రి రూ.10లక్షల విలువైన 42 కిలోల గంజాయి నిల్వలు రైల్వేపోలీసులకు పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని.. ఒడిశాకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. రైల్వే సీఐ కె.వెంకటరావు చెప్పిన వివరాల మేరకు.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి పలాస రైల్వేస్టేషన్‌లో 2వ నెంబరు ప్లాట్‌ఫారంపై అధికారులు తనిఖీలు చేశారు. ఒడిశా రాష్ట్రం బరంపురానికి చెందిన శంకరం మిశ్రా, గంజాం జిల్లా బాల్యా గ్రామానికి చెందిన సరోజ్‌కుమార్‌సాహు.. నాలుగు బ్యాగులు పట్టుకుని అనుమానాస్పదంగా కనిపించారు. వారిని ప్రశ్నించడంతో బ్యాగులు విడిచి పారిపోయే ప్రయత్నం చేశారు. సిబ్బంది వెంటనే వారిని పట్టుకొని బ్యాగులు పరిశీలించగా మొత్తంగా 42 కిలోల గంజాయి పొట్లాలు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకుని.. ఆ ఇద్దరినీ అరెస్టు చేసి.. విశాఖపట్నం రైల్వే కోర్టుకు తరలిస్తున్నట్లు సీఐ వెంకటరావు తెలిపారు. గంజాయి, నల్లమందు, బంగారం అక్రమ రవాణా నేరమని, దీనిపై నిరంతరం పర్యవేక్షణతో పాటు దాడులు చేస్తామని స్పష్టం చేశారు. రాత్రులు వెళ్లే రైళ్లలో అధికంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి ఆదేశించామని ఆయన తెలిపారు. దాడుల్లో ఎస్ఐ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులకు పట్టుబడిన మరో ముఠా

కాశీబుగ్గ పోలీసులకు మరో ముఠా పట్టుబడింది. గంజాయి తరలిస్తున్న నలుగురిని సోమవారం కాశీబుగ్గ పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠాలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. గంజాయిని బ్యాగులో వేసుకొని ప్రయాణికుల మాదిరిగా పలాస రైల్వేస్టేషన్ రోడ్డులో వెళ్లిపోతున్నారు. ఆ సమయంలో అక్కడ మఫ్టీలో ఉన్న పోలీసులు తనిఖీ చేయగా గంజాయి నిల్వలతో పట్టుబడ్డారు. వీరి నుంచి ఎంత మేరకు గంజాయి లభించిందో వివరాలు తెలియాల్సి ఉంది. దీనిపై విచారణ చేపడుతున్నామని, త్వరలో వివరాలు వెల్లడిస్తామని కాశీబుగ్గ పోలీసులు తెలిపారు.



దళిత సింహగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ హర్షకుమార్

దళితులను అణగదొక్కారు

● ప్రభుత్వంపై మాజీ ఎంపీ హర్షకుమార్ ధ్వజం
● సింహగర్జనను విజయవంతం చేయాలని పిలుపు

శ్రీకాకుళం అర్బన్, ఫిబ్రవరి 5: 'రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో దాడులు, హత్యలు, తప్పుడు కేసులతో దళితుల గొంతు నొక్కేశారు. సంక్షేమానికి తూట్లు పొడిచి.. అరాచక పాలన సాగిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి దళిత సింహగర్జనతో ఖబడ్దార్ చెప్పాల'ని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ పిలుపునిచ్చారు. దళిత జాతి ఆత్మాభిమానాన్ని చాటిచెప్పాలని సూచించారు. శ్రీకాకుళం పరిధి ఇలిసిపురంలో అంబేడ్కర్ విజ్ఞానభవన్‌లో సోమవారం రాత్రి దళిత నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజమహేంద్రవరం వేమగిరిలో ఈ నెల 11న నిర్వహించనున్న దళిత సింహగర్జనకు పెద్ద ఎత్తున దళితులంతా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 'వైసీపీ అధికారంలోకి వస్తే దళితులకు మంచి జరుగుతుందని నమ్మి ఓటేసి గెలిపించాం. అధికారంలోకి వచ్చిన తర్వాత నాడు కోడికత్తి శ్రీను అరెస్టు మొదలుకొని.. డాక్టర్ సుధాకర్ హత్య, శారద, స్నేహలత, రమ్య, నాగమ్మ వంటి మహిళల ఉదంతాల వరకు దళితులపై ఎన్నో దాడులు జరిగాయి. స్కాలర్‌షిప్‌లు, కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు వంటి 25 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేశారు. దళితుల జోలికి వస్తే ఏం జరుగుతుందో ప్రభుత్వానికి సింహగర్జనతో చాటిచెప్పాల'ని హర్షకుమార్ తెలిపారు. అనంతరం దళిత సింహగర్జన గోడపత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో దళితసంఘ నాయకులు గంజి ఎజ్రా, ఎన్.భారత భూషణ్, పి.దుర్గారావు, మురళి కృష్ణ, మన్మధ, బాసు, కోటి, బి. అప్పారావు, నందేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళావెంకటరావు


బీసీలకు పుట్టినిల్లు టీడీపీ

● పొలిట్‌బ్యూరో సభ్యుడు కళా వెంకటరావు

జి.సిగడాం, ఫిబ్రవరి 5: బీసీలకు పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకటరావు అన్నారు. సోమవారం జి.సిగడాంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి బీసీ నైపణ్యాన్ని వెలికితీయటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన ఘనత సీఎం జగన్ రెడ్డికే దక్కిందన్నారు. బీసీ సంక్షేమం కోసం టీడీపీ తీసుకువచ్చిన 30కి పైగా పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పాలని, టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుమరాపు రవికుమార్, పార్టీ నాయకులు టి.మౌళీశ్వరరావు, కోన వెంకటరావు, బెవర జగన్నాదరావు, పైల రామకృష్ణ, కూనుబిల్లి కూర్మారావు, కంచరాన సూరన్నాయుడు, జక్కంపూడి దాసు, గొలివి శ్రీను, బాలి తమ్మినాయుడు, మీసాల ముసిలినాయుడు పాల్గొన్నారు.

9 నుంచి పెళ్లి సందడి

● సిద్ధమవుతున్న కల్యాణ మండపాలు



(పలాస రూరల్)

మాఘమాసం సమీపిస్తున్న వేళ.. పెళ్లి సందడి మొదలుకానుంది. ఈ నెల 9 నుంచి మాఘమాసం ప్రారంభం కానుంది. అధికంగా ఈ నెలలో ముహూర్తాలు ఉండడంతో కల్యాణ మండపాలు, ఫంక్షన్ హాళ్లు.. వేడుకలకు సిద్ధమవుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 29 నుంచి జూలై 11 వరకు శుక్రమౌఢ్యం కారణంగా పెళ్లిళ్లు, గృహప్రవేశాలు లేవు. మౌఢ్యకాలంలో నిశ్చితార్థాలు, ఉపనయనాలు వంటి శుభ కార్యాలు కూడా చేయరు. ఈ నేపథ్యంలో చాలామంది ఈ నెల, మార్చిలోనే పెళ్లిళ్లు, గృహప్రవేశాలు చేయాలని ముహూర్తాలు నిర్ణయించారు. ఈ నెల 10, 11, 14, 17, 18, 19, 23, 24తేదీల్లో వందలాది వివాహాలు జరగనున్నాయి. ఈ మేరకు నిర్వాహకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

లక్ష్యాల పేరుతో వేధింపులు ఆపాలి

● పోస్టల్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్

అరసవల్లి, ఫిబ్రవరి 5: తపాలా శాఖలో కిందిస్థాయి ఉద్యోగులను ఏడాది పొడవునా లక్ష్యాల పేరిట అధికారులు వేధింపులకు గురి చేయడాన్ని తక్షణమే ఆపాలని పోస్టల్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం పోస్టల్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఫిబ్రవరి, మార్చి నెలల్లో 2 లక్షల పొదుపు ఖాతాలను ప్రారంభించాలని జిల్లా ఉన్నతాధికారి హుకుం జారీ చేశారని, దీనితో ఉద్యోగులు బెంబేలెత్తిపోయే పరిస్థితి నెలకొందన్నారు. లక్ష్యాయలు పూర్తి చేయకుంటే సెలవులు మంజూరు చేయబోమని, క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. గతంలో అధికారుల వేధింపులు భరించలేక ఒక సబ్ పోస్టుమాస్టర్ గుండెపోటుతో మరణించారని, జనవరిలో కూడా ఒక బ్రాంచి పోస్టుమాస్టర్ చనిపోయాడని తెలిపారు. పోస్టాఫీసులో అవసరమైన ఫారాలు, పాసు పుస్తకాలు, కంప్యూటర్స్, ప్రింటర్స్ వంటి కనీస సదుపాయాలు కూడా కల్పించడం లేదన్నారు. ఉద్యోగులు సొంతడబ్బులతో ఫారాలను జిరాక్స్ తీయించి పని చేయాల్సిన దుస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేశారు. కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గణపతి, వేణుగోపాలరావు, జివి రమణ, విశ్వేశ్వరరావు, నాలుగు సంఘాల కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



పోస్టల్ ఉద్యోగుల నిరసన

రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి


వజ్రపుకొత్తూరు: పెద్దమురహరిపురంలో సమావేశంలో పాల్గొన్న టీడీపీ నాయకులు


జలుమూరు: పాగోడులో భవిష్యత్తుకు గ్యారెంటీలో పాల్గొన్న టీడీపీ నాయకులు


కోటబొమ్మాళి: మాట్లాడుతున్న టీడీపీ నాయకులు


టెక్కలి: భగీరథపేటలో...


కంచిలి: కరపత్రాలు అందిస్తున్న టీడీపీ నేతలు

వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయి: బగ్గు


సారవకోట మండలం బద్రిలో కరపత్రాలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

జలుమూరు (సారవకోట), ఫిబ్రవరి 5: రాష్ట్రంలో వైసీపీ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయదుందుభి మోగిస్తుందని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బద్రి గ్రామంలో సోమవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వైసీపీ అరాచక పాలనపై ప్రజలకు అవగాహన కలిగించారు. గ్రామాల్లో టీడీపీ చేపడుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చేసి వైసీపీ నేతల్లో వణుకు పుడుతోందన్నారు. గ్రామస్థాయి నుంచి సైనికుల్లా పనిచేసి టీడీపీ విజయానికి కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర బీసీ కమిటీ ప్రతినిధి ధర్మాన తేజకుమార్, పార్టీ మండల అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ, నాయకులు సురవరపు తిరుపతిరావు, పి.నందకిశోర్, డి.జయరాం, ఇ.నాగరాజు పాల్గొన్నారు. రంగాపురం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ ఆధ్వర్యంలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. తాడేల భీమారావు, ఇ.నాగరాజు, చెంచల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలన అనివార్యం: కలమట


పాతపట్నం: నేతలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి

పాతపట్నం: రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మనుగడ సాధించాలంటే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాలన అనివార్యమని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. సోమవారం పాతపట్నంలో పర్యటించి పలువురు తటస్థులను కలిసి టీడీపీకి మద్దతు తెలపాలని కోరారు. లింగాల రవి, రాజేశ్వరరావు, ఉకలాపు రామచంద్రరావు, మల్ల ధనుంజయ, దంత అప్పల నాయుడు, సుగ్రీవులు తదితరులను కలిసి టీడీపీ విజయానికి సహకరించాలని కోరారు. స్థానిక సమస్యలను పరిష్కరించుకునేందుకు అందరం కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో నాయకులు పైల లక్ష్మయ్య, సైలాడ సతీష్, నల్లి లక్ష్మణ, బి.వసంత, ఇప్పిలి రాజా, అక్కుం ద్ర సన్యాశి, శాసనపురి బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు. ● **కొత్తూరు:** కొత్తూరులో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు తిరుపతి, లోకేష్, అరుణ్, చింతాడ కోటేశ్వరరావు, కృష్ణ పాల్గొన్నారు. ● **జలుమూరు:** టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి బోడేన బాలకృష్ణ అన్నారు. పాగోడు గ్రామంలో సోమవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ అరాచక విధానాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు కింజరాపు ప్రకాష్, దుబ్బ రామారావు, మొయ్యి శ్రీనివాసరావు, సింహాచలం పాల్గొన్నారు. ● **పలాస:** వైసీ పీ పాలనలో రాష్ట్రం దేశంలో చివరి స్థానానికి వెళ్లిపోయిందని, చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే మళ్లీ అభివృద్ధి చెందుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. 31వ వార్డులో సోమవారం పల్లెపల్లెకు టీడీపీ నిర్వహించారు. మూడు రాజధానుల పేరుతో సీఎం జగన్ ఐదేళ్లు గడిపి కనీస సదుపాయాలు కల్పించలేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్, నాయకులు గాలి కృష్ణారావు, గురిటి సూర్య నారాయణ, టంకాల రవిశంకర్ గుప్తా, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, దడియాల నర్సింహులు, నాబిలి శ్రీనివాస్, కొత్త సత్యం, ఎ.రామకృష్ణ పాల్గొన్నారు. ●

రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆపార్టీ నాయకులు కోరారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సోమవారం భవిష్యత్‌కు గ్యారెంటీ, పల్లెపల్లెకు టీడీపీ కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.

కోటబొమ్మాళి: రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, అందువల్ల రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. సోమవారం చిన్నసాన, జీయన్న పేట గ్రామాల్లో పల్లె పల్లెకు టీడీపీ నిర్వహించారు. కార్యక్ర మంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరి వర ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్, నాయకులు వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ, గొండు లక్ష్మణరావు, పూజారి శైలజ పాల్గొన్నారు. ● **వజ్రపు కొత్తూరు:** రాష్ట్రంలో సీఎం జగన్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని, వీటిని తిప్పి కొట్టాలని టీడీపీ మండల అధ్యక్షుడు సూరాడ మోహన రావు, క్లస్టర్ ఇన్‌చార్జి పుచ్చ ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ గొరక వసంతరావు అన్నారు. సోమవారం వజ్రపుకొత్తూరు, పెద్దమురహరిపురం పంచాయతీల్లో పల్లె పల్లెకు టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను ఎంపీటీసీ సూళ్ల చిట్టిబాబు, నేతలు ఎ.ఉమామహేశ్వర రావు, కర్ని రమణ, బి.శశిభూషణ్, మరడ దుర్యోధనరెడ్డి, పి.సాంబమూర్తి, కోనేరు కామేశ్వరరావు పాల్గొన్నారు. ● **టెక్కలి:** రాష్ట్రంలో నిత్యావసర వస్తువులతో పాటు పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు పెరగడానికి కారణమైన వైసీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో సాగనంపాలని టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరి అన్నారు. సోమవారం బూరగాం పంచాయతీ భగీరథపేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, మెండ దమయంతి, పోలాకి షణ్ముఖరావు, గేదెల సంజీవరెడ్డి, రూపావతి తదితరులు పాల్గొన్నారు. ● **హరిపురం:** టీడీపీతోనే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బావన దుర్యోధన అన్నారు. కొంకడాపుట్టి, సందిగాం, కొయిటాసాయి గిరిజన గ్రామాల్లో సోమవారం పల్లెపల్లెకు టీడీపీ నిర్వహించారు. కార్యక్రమంలో తమిరి భాస్కరరావు, రట్టి లింగరాజు, సంతోష్, చంద్ర శేఖర్, మాలతి మురళి పాల్గొన్నారు. ● **పొందూరు:** మండలంలోని వివిధ గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీని నిర్వహిం చారు. పొందూరు, రాపాక, లోలుగు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టీడీపీ మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రామ్మోహన్, నేతలు శంకరభాస్కర్, లోలుగు వెంకట్, రవికుమార్, అప్పల నాయుడు పాల్గొన్నారు. ● **కంచిలి:** చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ మండల నాయకులు అన్నారు. సోమవారం ఎంఎస్‌పల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూర్యనారాయణ, రామారావు, రమేష్, శ్రీకాంత్, రమేష్‌రెడ్డి, కిశోర్, భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


పలాస: మాట్లాడుతున్న వజ్జ బాబూరావు


కొత్తూరు: బాబు ష్యూరిటీ నిర్వహిస్తున్న సాగర్


హరిపురం: పల్లెపల్లెకు టీడీపీలో నేతలు


పొందూరు: రాపాకలో పాల్గొన్న నాయకులు

గిరిజనుల భూములపై హక్కు కల్పించాలి

మందస: గిరిజనులు సాగులో ఉన్న భూములపై హక్కులు కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు తహసీల్దార్ ఎస్.తిరుమల బాబుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొండలోగాంలో 110 మంది గిరిజన కుటుంబాలు నర్సింగపురం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబరు 9-26లో 70 ఎకరాల భూములను తరాలుగా సాగు చేసుకుంటున్నారన్నారు. ఈ భూములపై హక్కులను కల్పించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.మోహనరావు, ఉపాధ్యక్షుడు ఎస్.ధర్మారావు, జిల్లా అధ్యక్షుడు ఎస్.అప్పారావు, ఎస్.ఫాల్గుణరావు, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గిరిజన సంఘ నేతలు

కుమార్‌నాయక్‌కు ఉత్తమ నటుడి అవార్డు ప్రదానం

పలాసరూరల్: చిత్తూరు జిల్లా తిరుపతి మహతి కళాక్షేత్రంలో ఐఎఫ్ఎంఏ ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో పలాసకు చెందిన కుమార్ నాయక్‌కు సోమవారం ఉత్తమ నటుడు అవార్డును అందించారు. మందస సాయుధ పోరాట నేపథ్యంలో రూపొందించిన వీరగున్నమ్మ చిత్రంలో రాజగురువు పాత్రలో చూపిన నటనకు గాను ఈ అవార్డును ప్రకటించారు. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ జయ ప్రకాశ్, టీడీడీ బోర్డు సభ్యురాలు నాగసత్యం ఈ అవార్డును అందించారు.


ఉత్తమ నటుడు అవార్డు అందుకుంటున్న కుమార్‌నాయక్

ఓట్ ఫర్ ఓపీఎస్ పేరుతో దశలవారీ ఉద్యమం

జలుమూరు: ఓట్ ఫర్ ఓపీఎస్ పేరుతో దశల వారీ ఉద్యమం చేపడుతున్నామని యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు ఎన్వీ హర్షవర్ధన్ అన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట సోమవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 12 నుంచి 15 వరకు అన్ని రాజకీయ పార్టీల మండలస్థాయి నాయకులను కలవడం, 18 నుంచి 21 వరకు శాసనసభ నియోజకవర్గాల ఇన్చార్జిలను కలిసి వినతి పత్రాలు అందించనున్నామన్నారు. 23న జీపీఎస్‌పై బుక్‌లెట్ విడుదల చేస్తామన్నారు. 25 నుంచి 28 వరకు అన్ని రాజకీయ పార్టీల జిల్లా నాయకులను కలిసి వినతిపత్రాలు అందించి సహకరించాలని కోరనున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు ఎం.రమణ, ఎస్.వెంకటరావు, జి.రాము, ఎ.సంతోష్, కె.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

చెరకు మొక్కలు నాటడం వల్ల ప్రయోజనం

నరసన్నపేట: చెరకు సాగులో సమగ్ర సస్యరక్షణ విధానాలను అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త శిమ్మ నేతాజీ అన్నారు. సోమవారం కిళ్లాంలో డ్రోన్‌లతో సూక్ష్మ పోషకాల పిచికారీ విధానంపై రైతులకు అవగాహన కలిగించారు. చెరకు సాగులో పిలక నాటే పద్ధతి కంటే మొక్కలను నాటడం వల్ల అధిక ప్రయోజనం ఉంటుందని, దీనికి తక్కువ పెట్టుబడి అవుతుందన్నారు. వాణిజ్య పంటలను సాగుపై ఆసక్తి కనబరచాలని కోరారు. కార్యక్రమంలో ప్యారీ షుగర్ ఫ్యాక్టరీ ప్రతినిధులు, వ్యవసాయాధి కారులు, రైతులు పాల్గొన్నారు.


చెరుకు సాగుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఏప్రిల్ 21 నుంచి సుభలయ గ్రామదేవత ఉత్సవాలు

హిరమండలం: మేజర్ పంచాయతీ హిరమండలంలోని సుభలయ గ్రామ దేవత నీలమణి దుర్గ అమ్మవారి పెద్ద పండగలను ఏప్రిల్ 21 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించేందుకు గ్రామస్థులతో కలిసి తీర్మానించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ పండగలను ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

గ్రానైట్ ఆపరేటర్ల సమ్మెకు జనసేన సంఘీభావం

టెక్కలి: గత ఐదు రోజులుగా గ్రానైట్ ఆపరేటర్లు చేస్తున్న సమ్మెకు సోమవారం జనసేన నేతలు సంఘీభావం తెలిపారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కణితి కిరణ్‌కుమార్ తదితరులు ఆపరేటర్లను కలిసి వారి సమస్యలను తెలుసు కున్నారు. రోజుకి ఎనిమిది గంటల పనిదినం, ఇన్స్యూరెన్స్ సౌకర్యం, కనీస వేతనాలు, స్థానికులకు అవకాశం కల్పించాలని ఆపరేటర్లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.


గ్రానైట్ ఆపరేటర్లకు సంఘీభావం తెలుపుతున్న దృశ్యం

ఇంటి పన్ను చెల్లింపుపై అవగాహన కలిగించాలి

నరసన్నపేట: మేజర్ పంచాయతీలో ఇంటి పన్ను చెల్లింపులపై వలంటీర్లు ప్రజలకు అవగాహన కలిగించాలని ఈవో చిన్నారావు సూచించారు. సోమవారం వలంటీర్లు, పంచాయతీ అధికా రులతో సమావేశం నిర్వహించారు. మేజర్ పంచాయతీలో 7,640 ఇళ్లు ఉన్నాయని వాటిలో కమర్షియల్‌గా వినియోగించే వాటికి పంచాయతీరాజ్-1992 చట్టం ప్రకారం ఇంటి పన్ను నిర్ధారించాలన్నారు. ఫోన్‌పే, యాప్‌ల ద్వారా చెల్లింపులు చేసేలా చైతన్యం చేయాలన్నారు. పన్ను నిర్ధారిం చడంలో తేడాలు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మంత్రి మెప్పు కోసం టీడీపీ నేతపై విష ప్రచారం

పలాస: మంత్రి అప్పలరాజు మెప్పు కోసం వైసీపీ వైశ్య సంఘ నాయకులు తమ నాయకుడు యార్లగడ్డ వెంకన్న చౌదరిపై విష ప్రచారం చేస్తున్నారని టీడీపీ నేత, ఏఎంసీ మాజీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. సోమవారం పలాసలో విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి శివాజీ అల్లుడిగా ఉంటూ పలాస అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న వెంకన్న చౌదరిపై ఆరోపణలు తగవన్నారు. ఆయనపై చేసిన ఒక్క ఆరోపణ రుజువు చేసినా తాను రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కేటీ రోడ్డు విస్తరణలో వందలాది మంది వ్యాపారులు రోడ్డున పడ్డారని, వారికి ఇంత వరకు టీడీఆర్‌లు ఎందుకు ఇవ్వలేదని మంత్రిని ప్రశ్నిస్తే తాము హర్షించే వారమన్నారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు శాసనపురి మురళీకృష్ణ మాట్లాడుతూ.. వ్యాపారులపై కమర్షియల్ ట్యాక్స్ అధికారులు ఇబ్బందులు పెడుతుండగా నాడు శివాజీ, దివంగత నేత ఎర్రన్నాయుడు వ్యాపారులను ఆదుకున్న విషయాన్ని గుర్తించాలని, అటువంటి వారి కుటుంబంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు టంకాల రవిశంకర్ గుప్తా మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని, దీన్ని తట్టుకోలేక ఆ కుటుంబంపై విష ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శాసన పురి మోహనరావు, తంగుడు హరిశంకర్, పెంట కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ మల్లా శ్రీనివాస్

భారతీయుల కల నెరవేరింది

● సినీ నటుడు సుమన్

నరసన్నపేట: అయోధ్యలో రామమందిర నిర్మాణంతో కోట్లాది మంది భారతీయుల కల నెర వేరిందని ప్రముఖ సినీ నటుడు సుమన్ అభిప్రాయపడ్డారు. మడపాంలో వంశధార నదీ తీరాన నిర్మించిన 175 అడుగుల అభయాంజనేయస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. హిందూ సంస్కృతికి రామమందిర నిర్మాణం ప్రతీకగా నిలుస్తుందన్నారు. అంతటి మహోత్తర కార్యక్రమంలో తనకు భాగస్వామ్యం కల్పించడంతో తన జీవితం ధన్యమైందన్నారు. యువత సన్మార్గం వైపు నడవాలని, తల్లిదండ్రులను గౌరవించిన నాడు దేవుని కృప కలుగుతుందన్నారు. వంశధార తీరాన 175 అడుగుల విగ్రహం ఏర్పాటు ఆనందదాయమకమని పేర్కొంటూ ఇందు లో భాగస్వామ్యం అయిన వారిని సుమన్ అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో జాయి శ్రీకాంత్, మడపాం, బుచ్చిపేట గ్రామస్థులు, విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న సినీనటుడు సుమన్

పీసీసీ అధికార ప్రతినిధిగా దిలీప్



సంతబొమ్మాళి: ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) రాష్ట్ర అధికార ప్రతినిధిగా బోరుభద్ర గ్రామానికి చెందిన చింతాడ దిలీప్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దిలీప్ కుమార్ 2019 ఎన్నికల్లో టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. తనను అధికార ప్రతినిధిగా నియమించేందుకు సహక రించిన పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

దాసురాజు ముందస్తు అరెస్ట్

సంతబొమ్మాళి: రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లొద్దంటూ మరువాడ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి భర్త, జిల్లా తెలుగు యువత కార్యదర్శి సూరాడ దాసు రాజును పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకు న్నారు. ఉదయం 6 గంటలకే ఎం.మరువాడ చేరుకొని అదుపులోకి తీసుకొని సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లనని తనతో రాయించుకుని మధ్యాహ్నం ఒంటి గంట తరువాత విడిచి పెట్టినట్లు దాసురాజు తెలిపారు.

వృత్తివిద్యా కోర్సులతో ప్రయోజనం


ఇండస్ట్రియల్ టూర్‌కి వెళుతున్న విద్యార్థులు

పాతపట్నం: వృత్తివిద్యా కోర్సులతో ప్రయోజనం కలుగుతుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కేవీ రత్నకుమారి అన్నారు. పారిశ్రామిక పర్యటనలో భాగంగా లెవెల్-3 ఇంటర్ ప్రథమ, లెవెల్-4 ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఆఫ్‌సెట్, ఫ్లెక్సీ ప్రింటర్స్ పరిశ్రమలను సోమవారం సందర్శించారు. టీ షర్టులు, మగ్‌లపై ప్రింటింగ్‌లో మెలకువలు వివరించారు. కార్యక్రమంలో వృత్తివిద్య అధ్యాపకుడు ఎస్.రాంప్రసాద్, కంప్యూటర్ అధ్యాపకుడు అప్పారావు తదితరులు పర్యవేక్షించారు.

బోరు తీశారు.. మోటార్ మరిచారు


బోరు వద్ద ఆందోళన చేస్తున్న గిరిజనులు

మెళియాపుట్టి: దీనబంధుపురం పంచాయతీ గేదెలపోలూరు గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. దీనిపై ఐటీడీఏ అధికారులకు గతంలో ఫిర్యాదు చేయగా ఆరు నెలల కిందట బోరు తీశారు. అయితే ఇప్పటి వరకు మోటార్ ఏర్పాటు చేయకపోవడంతో నీటి సరఫరా కావడం లేదు. దీంతో ఎదురుగా బోరు ఉన్నా ప్రయోజనం కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సోమవారం దండకారణ్య లిబరేషన్ పార్టీ అధ్యక్షుడు సవర కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆందోళన చేశారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకుని తాగునీటి సరఫరా చేయాలని వారు కోరుతున్నారు.

భూ ఆక్రమణలను నియంత్రించాలి

పలాసరూరల్: పలాస మండలం, పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీ పరిధిలో భూముల ఆక్రమణలు ఎక్కువయ్యాయని, వీటిని నియంత్రించాలని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ జీవి తేశ్వరరావు కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ ఎస్‌వీ వీఎస్ నాయుడుకు వినతి పత్రం అందించారు. ధరలు పెరగడంతో ఆక్రమణలు పెరుగుతున్నాయన్నారు. వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ

ఎల్.ఎన్.పేట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బదిలీలపై వచ్చిన తహసీల్దార్లు సోమవారం విధుల్లో చేరారు. ఎల్ఎన్‌పేట తహసీల్దార్‌గా ఎస్.రాణి అమ్మాజీ బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఆర్.అప్పలరాజు అనకాపల్లి జిల్లా ఎలమంచిలికి బదిలీ అయ్యారు. ఎలమంచిలి నుంచి ఈమె ఇక్కడికి వచ్చారు.

నరసన్నపేట: తహసీల్దార్‌గా పి.కనకారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన విశాఖ జిల్లా పరవాడ నుంచి ఇక్కడికి వచ్చారు. బాధ్యతాయుతంగా విధులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

పలాసరూరల్: తహసీల్దార్‌గా ఎస్‌వీవీఎస్‌నాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన అనకాపల్లి జిల్లా నాతవరం నుంచి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎల్.మధుసూదనరావు అనకాపల్లి జిల్లా కశింకోటకు బదిలీ అయ్యారు.

మందస: తహసీల్దార్‌గా ఎల్.తిరుమలబాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన అనకాపల్లి జిల్లా చోడవరం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన బి.పాపారావు అనకాపల్లి జిల్లా మునగపాకకు బదిలీ అయ్యారు.

వజ్రపుకొత్తూరు: తహసీల్దార్‌గా మామిడిపల్లి సురేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయనకు రెవెన్యూ సిబ్బంది, డీలర్లు, వీఆర్వోల సంఘ నేతలు స్వాగతం పలికారు.

మెళియాపుట్టి: తహసీల్దార్‌గా జానకమ్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన పి.సరోజినికి అనకాపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. జానకమ్మ విజయనగరం నుంచి బదిలీపై వచ్చారు.

జలుమూరు: తహసీల్దార్‌గా సీహెచ్ నాగమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పనిచేసిన బి.సత్యం విజయనగరం జిల్లా గరివిడి మండలానికి బదిలీ అయ్యారు. నాగమ్మ పాడేరు నుంచి ఇక్కడికి వచ్చారు.

నందిగాం: తహసీల్దార్‌గా వి.పద్మావతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె విజయనగరం జిల్లా గుర్ల నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన వైవీ పద్మావతి విజయనగరం జిల్లా మొరకముడిదాం మండలానికి బదిలీ అయ్యారు.

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం తహసీల్దార్‌గా మూల భాస్కర్ అప్పారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పాడేరులో ఏవోగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

పొందూరు: తహసీల్దార్‌గా ఎం.పాల్‌కిరణ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ కలెక్టరేట్‌లో ఏవోగా పనిచేసిన ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. తహసీల్దార్లకు సిబ్బంది స్వాగతం పలికారు.

రోడ్డు ప్రమాదానికి గురై యువకుడి మృతి

పలాస: రోడ్డు ప్రమాదానికి గురై గుర్తుతెలియని యువకుడు (28) మృతి చెందాడు. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో హైవేపై మొగిలిపాడు దాబా వద్ద యువకుడు రోడ్డు దాటి వెళ్తుండగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుడికి సంబంధించి వివరాలేవీ లభ్యం కాలేదు. నిక్కరు, బనియన్ వేసుకుని ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మధ్యప్రదేశ్‌లో శిమ్మపేట వాసి..


రాంబాబు(ఫైల్)

గార: శిమ్మపేటకు చెందిన దుంగ రాంబాబు (37) మధ్యప్రదేశ్‌లోని కెరియ జిల్లాలో సోమవారం మృతి చెందినట్టు అక్కడి అధికారులు అతని కుటుంబ సభ్యులకు ఫోన్లో సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. రాంబాబు ఐటీబీపీ(టిబెట్ బోర్డర్ పోలీసు) పోలీసుగా పనిచేస్తున్నాడు. మధ్యప్రదేశ్‌లో శిక్షణ కోసం వెళ్లిన రాంబాబు మృతి చెందినట్టు సోమవారం అధికారులు సమాచారం ఇచ్చారు. మృతికి గల కారణాలు తెలియజేయలేదని తెలిపారు. రాంబాబుకి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటాం

- ఎస్పీని ఆశ్రయించిన విలేకరి కుటుంబ సభ్యులు


ఎస్పీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న దామోదరరావు కుటుంబ సభ్యులు

శ్రీకాకుళం క్రైం: జగన్ పత్రిక లావేరు మండల విలేకరిగా పనిచేస్తూ.. ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన గురిజ దామోదరరావు కేసులో పోలీసులు న్యాయం చేయకపోతే కుటుంబంతో సహ ఆత్మహత్య చేసుకుంటామని అతడి భార్య సుజాత ఎస్పీకి విన్నవించారు. తన భర్త చావుకి కారకుల పేర్లు మరణవాంగ్మూలంలో పేర్కొన్నా.. ఆత్మహత్య గానే కేసును చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో విన్నవించుకున్నారు. ఈమె వెంట దామోదరరావు తల్లి సుధారాణి, సోదరుడు శ్రీనివాస్ ఉన్నారు.

తుపాకులు పోలీసు స్టేషన్‌లో అప్పగించాలి


ఎస్పీని సత్కరిస్తున్న మాజీ సైనికులు

శ్రీకాకుళం క్రైం: రానున్న ఎన్నికల నేపథ్యంలో సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్న మాజీ సైనికులు తమ తుపాకీలను సంబంధిత పోలీసు స్టేషన్లలో అప్పగించాలని ఎస్పీ జీఆర్ రాధిక సూచించారు. మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షులుగా పి.ఈశ్వరరావు నూతనంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రాధికను మాజీ సైనికుల సమాఖ్య సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఎనిమిది వేల మంది మాజీ సైనికులు ఉన్నారని, సుమారు 600 మంది వరకు సెక్యూరిటీ విధుల్లో ఉన్నవారి వద్ద లైసెన్స్‌డ్ తుపాకులు ఉన్నాయన్నారు. వారందరు తమ తుపాకులను ఎన్నికల నేపథ్యంలో సంబంధిత పోలీసు స్టేషన్లలో అప్పగించాలని ఎస్పీ అన్నారన్నారు. అనంతరం మాజీ సైనికుల సమాఖ్య సభ్యులు ఎస్పీని దుశ్శాలువతో సత్కరించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఇచ్ఛాపురం: ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపించాలని కరాపాడు టోల్‌ప్లాజ్ మేనేజర్ సెంధిల్ కుమార్ అన్నారు. రోడ్ సేఫ్టీ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం పురుషోత్తపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లత, టోల్‌ప్లాజా సిబ్బంది సంజయ్, కిరణ్ కుమార్, రవి, చిన్ని తదితరులుపాల్గొన్నారు.

అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయండి

ఇచ్ఛాపురం: ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రా-ఒడిశా చెక్‌పోస్టుల గుండా మద్యం, నగదు అక్రమంగా తరలిపోకుండా జిల్లా వ్యాప్తంగా నాలుగు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి అధికారులను అప్రమత్తం చేశామని డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పురుషోత్తపురం ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులో గల ఎంవీఐ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎక్కువగా క్యాష్‌లెస్ లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా పెట్టి ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. ఒడిశా సరిహద్దు ప్రాంతాలైన ఇచ్ఛాపురం, పాతపట్నం, పర్లాకిమిడి పరిధిలో గల పురుషోత్తపురం, అచ్యుతాపురం, వసుందర, సిద్ధిగాం ప్రాంతాల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు పలు సూచనలు చేశామన్నారు. ఎంవీఐ వి.వెంకటరావు, ఏఎంవీఐ యు.దుర్గాప్రసాద్, కె.పార్వతి పాల్గొన్నారు.

ప్రమాదాలను అరికడుదాం


ప్రతిజ్ఞ చేస్తున్న ట్రాన్స్‌పోర్టు అధికారులు

ఇచ్ఛాపురం: ప్రమదాలను అరికట్టడం మనందరి బాధ్యతని జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. రోడ్డు సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులో డ్రైవర్లు, క్లీనర్లుకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంశాలపై వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పాతిర్ల దేవేంద్రరెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యలు ఎదురైనపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రమాదాల నివారణకు సహకరిస్తామని డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఎంవీఐ వెంకటరావు, ఏఎంవీఐలు తదితనేలే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది డ్రైవర్లు, కీనర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

అక్రమ నియామకాలను రద్దుచేయాలి

ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో ఇటీవల జరిగిన అక్రమ నియామకాలను రద్దుచేయాలని దళిత సంఘాల సంయుక్త మండలి ఆధ్వర్యంలో సోమవారం వర్సిటీ ప్రధాన గేటు ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఔట్ సోర్సింగ్ నియామకాల్లో ఎలాంటి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదన్నారు. ఆయా సంఘాల ప్రనిధులు కళ్లేపల్లి రాంగోపాల్, మిస్కా కృష్ణయ్య, బోనెల అప్పారావు మాట్లాడుతూ.. అంబేడ్కర్ పేరిట ఏర్పాటైన వర్సిటీలోనే రిజర్వేషన్లను పాటించకపోవడం సరైన చర్యకాదన్నారు. వర్సిటీలోని అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత సంఘ నేతలు ఎడ్ల గోపి, దీర్ఘాసి గణేష్, టొంపల రమణ, బొడ్డేపల్లి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు కలెక్టర్ అభినందన


క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్

శ్రీకాకుళం స్పోర్ట్స్: భారత క్రీడా ప్రాధికార సంస్థ చెన్నైలో జనవరి 19 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిం చిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో శ్రీకాకుళం క్రీడా ప్రాధికార సంస్థలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులను కలెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ అభినందించారు. ఈ మేరకు సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో జూడోలో రజితం సాధించిన కడపల సౌమ్యరాణి, వాలీబాల్‌లో కాంస్య పతకం సాధించిన షైలపల్లి సత్యం సోమవారం కలెక్టర్‌ను కలిశారు.

మంత్రి పేరులోనే ధర్మం.. మాటల్లో అధర్మమే

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్


మాట్లాడుతున్న కూన రవికుమార్

అరసవల్లి: శ్రీకాకుళం జిల్లా ప్రగతి కోసం ఏ నాయకులు తపించారో, సాగునీరు, తాగునీరు ఇవ్వాలని పనులు చేపట్టారో నిజాలు మాట్లాడితే బాగుంటుందని, కానీ మంత్రి ధర్మాన మాటలు వింటే పేరులోనే ధర్మం తప్ప మాటల్లో మాత్రం అధర్మమే వినిపిస్తుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నదుల అనుసంధానం మాత్రమే రైతుల సాగునీటి సమస్యకు పరిష్కారమని భావించి జిల్లాలో నాగావళి - వంశధార అనుసంధాన పనులకు శ్రీకారం చుట్టి 60 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. గడిచిన 55 నెలల వైసీపీ పాలనలో మీరేం చేశారని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. నిజానికి నదుల అనుసంధాన ప్రక్రియను ప్రారంభించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఈ సందర్భంగా ధర్మానకు గుర్తు చేశారు. నేరడి బ్యారేజీకి ట్రిబ్యునల్ అనుమతి ఇచ్చినా ఇంతవరకూ మీరేం చేశారని ప్రశ్నించారు. ఇచ్ఛాపురం, కవిటి, మందస, కంచిలి, పలాస తదితర ఎనిమిది మండలాలకు సాగునీరు, తాగునీరు అందించే ఉద్ధానం తాగునీటి ప్రాజెక్టుకు రూ.600 కోట్లు మంజూరు చేసిందని తెలుగుదేశం ప్రభుత్వం కాదా, ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్మాణానికి టీడీపీ హయాంలో భూసేకరణ పూర్తి చేసి, 30 శాతం నిర్మాణం కూడా చేశామని, నిర్వాసితులకు ఇళ్లు కట్టించి ఇచ్చామని, మరి మీరు ఏం చేశారో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. ఇక టక్కరి మంత్రి సీదిరి మీరు మరో రూ.130 కోట్లు ఖర్చు పెడితే ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పూర్తయ్యేది కదా? ఏం సాధించారని ప్రశ్నించారు. ఎందుకు ఈ మంత్రి పదవి.. సిగ్గనిపించడం లేదా అని అన్నారు. పలాసలో కిడ్నీ రీసెర్చ్ కేంద్రాన్ని రూ.200 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ.50 కోట్లు ఖర్చుపెట్టి, తూతూ మంత్రంగా ప్రారంభోత్సవం నిర్వహించి ప్రజలను ఎందుకు మోసం చేయాలనుకుంటారన్నారు. మిమ్మల్ని ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక జిల్లాను సస్యశ్యామలం చేస్తాం, ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను పూర్తి చేస్తాం, ఎనిమిది మం డలాలకు తాగునీరు అందించి తీరుతాం, నిజమైన అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. కార్యక్ర మంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు, పార్టీ నాయకులు బొనిగి భాస్కరరావు, రాష్ట్ర జంగమ సాధికార సమితి డైరెక్టర్ విభూది సూరిబాబు పాల్గొన్నారు.

టీడీపీ-జనసేన పొత్తుతో వైసీపీలో వణుకు

పొందూరు: రాష్ట్రంలో టీడీపీ - జనసేన పొత్తు బలపడడంతో అధికార వైసీపీలో వణుకు మొదలైందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. మండలకేంద్రంలో టీడీపీ కార్యాలయంలో సోమవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ భేటీతో పొత్తు మరింత ధృడమైందని అందుకే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రామ్మోహన్, పట్టణ పార్టీ అధ్యక్షులు చినరంగ, మండల ఉపాధ్యక్షుడు బాడాన గిరి, దండా రవికుమార్ తదితరులు ఉన్నారు.

తెలగ కులస్థులను బీసీల్లో చేర్చాలి


సంఘీభావం తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

శ్రీకాకుళం అర్బన్: ఉత్తరాంధ్రలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న తెలగ సామాజిక వర్గాన్ని బీసీల్లో చేర్చాలని ఆ సంఘ నాయకుడు, బీసీ సాధన సమితి అధ్యక్షుడు పల్లంట్ల వెంకట రామారావు డిమాండ్ చేశారు. బీసీ సాధనలో భాగంగా ఇచ్ఛాపురం నుంచి ఆయన ప్రారంభించిన పాదయాత్ర శ్రీకాకుళం చేరుకున్న సందర్భంగా స్థానిక ఓ కల్యాణ మండపంలో విలేకరులతో మాట్లాడారు. 1962 వరకు బీసీలో ఉన్న తెలగ కులస్థులను ఆ తర్వాత తొలగించడం అన్యాయమన్నారు. దీంతో విద్య ఉపాధితో పాటు అన్ని రంగాల్లో తెలగ కులస్థులు వెనుకబడి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పెద్దపాడు రోడ్డు నుంచి సూర్యమహల్ కూడలి మీదుగా ఏడురోడ్ల జంక్షన్‌కు చేరుకుని తమ డిమాండ్లను నినాదాల రూపంలో తెలియజేశారు. క్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మద్దతు తెలిపారు. అనంతరం ఏడురోడ్ల కూడలి నుంచి డే అండ్ నైట్ మీదుగా జాతీయ రహదారి వద్ద గల సింహద్వారం మీదుగా ఎచ్చెర్ల వైపు పాదయాత్రను కొనసాగించారు. కార్యక్రమంలో తెలగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రొక్కం సూర్యప్రకాశరావు, నాయకులు రాజేంద్రదాస్, జనార్దనరావు, శవ్వాన ఉమామహేశ్వరి, రాంబాబు, సుంకరి కృష్ణ, మునుకోటి సత్యనారాయణ, పిల్లల నీలాద్రి, పుట్టా అంజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న వీసీ రజని

ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్సిటీలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని, అనుబంధ డిగ్రీ కళాశాలల్లో సెమిస్టర్ విధానం రాకమునుపు చదివి వార్షిక పరీక్షలు రాసి తప్పిన విద్యార్థుల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు వీసీ కేఆర్ రజని తెలిపారు. వర్సిటీలో సోమవారం అకడమిక్ అంశాలు, వినతులపై ఆమె సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వర్సిటీ లో గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలను పరిష్కరించనున్నట్టు చెప్పారు. ఇటీవల జరిగిన నియామకాల్లో రిజర్వేషన్ పాటించారా లేదా అనే విషయాన్ని తెలుసుకుంటామన్నారు. ఈ ఏడాది మే/జూన్ నెలల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించవచ్చని చెప్పారు. వర్సిటీ అనుబంధ కళాశాలల్లో జవహర్ నాలెడ్జ్ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంటు కేంద్రాలు, ప్లేస్‌మెంటు కార్యాలయాలు మరింత సమర్థవంతంగా పనిచేసేలా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు లేఖలు రాయాలన్నారు. వర్సిటీలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చైర్ ఏర్పాటుకు విధివిధానాలపై ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ బిడ్డిక అడ్డయ్య ప్రిన్సిపాల్స్ ఎస్.ఉదయభాస్కర్, సీహెచ్ రాజశేఖరరావు, డీన్ ఎం.అనూరాధ, గ్రీవెన్స్ విభాగం ప్రతినిధి యు.కావ్యజ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


ఆందోళన చేస్తున్న భోజన పథకం కార్మికులు

అరసవల్లి: మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు అల్లు మహాలక్ష్మి, కె.నాగమణి , యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ఉత్తర డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక డీఈవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 23 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నా కనీస వేతనం చెల్లించకపోవడం దారుణమన్నారు. అనంతరం డీఈవో కార్యాలయ అసిస్టెంట్ లియాఖత్ ఆలీఖాన్ కు వినతిపత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సూరయ్య, నాయకులు ప్రకాష్, వి.లక్ష్మి, ఎ.రాధ, ఎ.కళావతి, మంగమ్మ, ఉమ, ఊర్మిల, కౌసల్య, దమయంతి పాల్గొన్నారు.

ఆదిత్యుని ఆదాయం రూ.35.41 లక్షలు

అరసవల్లి: ఆరోగ్యప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామివారి హుండీల లెక్కింపు సోమవారం ఆలయ అనివెట్టి మండపంలో జరిగింది. 42 రోజులకు గాను రూ.35,41,176 ఆదాయం లభించినట్టు ఆలయ ఈవో హరిసూర్యప్రకాష్ తెలిపారు. ఇందులో నోట్ల రూపంలో రూ.34,60,804, చిల్లర రూపేణా రూ.80,372, బంగారం 20 గ్రాములు, వెండి 1.6 కిలోలు, అమెరికా డాలర్స్ 29, నేపాల్ కరెన్సీ రూ.30, మలేషియా ఒక రింగిట్, టర్కీ లిరాసి 10 వచ్చాయన్నారు. కార్యక్రమంలో రామతీర్థం ఆలయ ఈవో కిశోర్‌కుమార్, ఆలయ అనువంశిక ధర్మకర్త ఇప్పిలి జోగిసన్యాసిరావు, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, దేవదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ బీఎస్ రవికుమార్, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎస్పీగా ప్రేమ్ కాజల్ బాధ్యతలు


ఎస్పీకి మొక్కను అందిస్తున్న ఏఎస్పీ

శ్రీకాకుళం క్రైం: ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఏఎస్పీ(అడ్మిన్)గా జి.ప్రేమ్ కాజల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రస్తుత ఏఎస్పీ జె.తిప్పేస్వామి నుంచి ఆమె చార్జ్ తీసుకున్నారు. అనంతరం ఎస్పీ జీఆర్ రాధికను ఆమె మర్యాదపూర్వకంగా కలుసుకుని మొక్కను అందించారు.

- **అరసవల్లి:** ఆరోగ్య ప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారిని ఏఎస్పీ ప్రేమ్ కాజల్ సోమవారం దర్శించుకున్నారు. అర్చకులు ఆశీర్వదించారు. ఈవో స్వామివారి జ్ఞాపికను అందజేశారు. వన్‌టౌన్ ఎస్ఐ బలివాడ గణేష్ ఉన్నారు.

ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతున్నావ్.. జగన్‌రెడ్డి

- డీసీసీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు


మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు పరమేశ్వరరావు

అరసవల్లి: రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధి స్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఘనంగా ప్రకటించిన జగన్‌రెడ్డి ఆ ప్రయత్నం చేయకుండా ఏ ముఖం పెట్టుకుని ఇప్పుడు ప్రజలను ఓట్లడుతారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరావు ప్రభుత్వాన్ని నిలదీశారు. సోమవారం స్థానిక ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధిస్తామని, నిరుద్యోగులకు న్యాయం చేస్తామని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని వాగ్దానాలు చేసిన ప్రభుత్వం పాలనలో చతికిల పండిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రత్యేక హోదా పోరాటానికి అధికార, ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు కలిసి రావాలని కోరారు. అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని రాహుల్‌గాంధీ ఇప్పటికే స్పష్టమైన హామీ ఇచ్చారని, పార్టీని గ్రామస్థాయిలో కూడా పటిష్టపరిచి ఎన్నికలకు సిద్ధమవుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పైడి నాగభూషణరావు, సనపల అన్నాజీరావు, గోవింద మల్లిబాబు, రెల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బెంతుల భవిష్యత్‌కు మార్గం చూపండి


ఆందోళన చేస్తున్న బెంతు ఒరియా కులస్థులు

కవిటి: బెంతు ఒరియా కులస్థులకు భవిష్యత్ మార్గం చూపాలని డిమాండు చేశారు. కవిటిలో సోమవారం నాటికి 40వ రోజుకు చేరిన నిరసన దీక్షలో నెలవంక గ్రామానికి చెందిన మహిళలు, పెద్దలు కూర్చొన్నారు. కార్యక్రమంలో కృష్ణ బిసాయి, మేఘనాథ్ బిసాయి, సత్యనారాయణ, హరికృష్ణ, బృందావన్ పాల్గొన్నారు.

హద్దు మీరితే జిల్లా బహిష్కరణే


మాట్లాడుతున్న సీఐ ఉమామహేశ్వరరావు

శ్రీకాకుళం క్రైం: రౌడీషీటర్లుగా ముద్రపడిన యువకుల్లో పరివర్తన రావాలని టూటౌన్ సీఐ గుండుమోను ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లందరిని పిలిపించి వారికి అవగాహన కార్యక్రమం కల్పించారు. సీఐ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని, హద్దు మీరినవారిపై జిల్లా బహిష్కరణ తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

టెన్నికాయిట్‌లో జిల్లాకు ప్రథమ స్థానం

శ్రీకాకుళం స్పోర్ట్స్: జంగారెడ్డిగూడేంలో ఈ నెల 4వ తేదీ నుంచి జరిగిన అండర్-17 స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో జిల్లాకు చెందిన బాలుర జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. వీరిని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఆర్.వెంకటేశ్వరరావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఎంవీ రమణ, కార్యదర్శి ఎం.సాంబమూర్తి, పి.సుందరరావు, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బీవీ రమణ అభినందించారు. ఈ జట్టుకు కోచ్ కమ్ మేనేజర్లుగా పి.తవిటయ్య, ఆర్.శ్రీనివాసరావు, అరుణకుమారి వ్యహరించారు.

షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం


షిర్డీసాయి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

లావేరు: గుమడాంలో షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం సోమవారం పూజ్యులు అమ్ముల సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తిరువీధి నిర్వహించడంతోపాటు భారీ అన్నసమారాధన చేపట్టారు. అనంతరం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండలంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గోతిని పూడ్చరూ..



సోంపేట: పట్టణంలో ఇంటింటికీ తాగునీటికి పైపు లైన్లు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కొన్ని చోట్ల పైపులైన్లకు జంక్షన్లను ఏర్పాటు చేశారు. ఆ జంక్షన్లను అసంపూర్తిగా విడిచిపెట్టడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందిపడుతున్నారు. కొన్నిసార్లు ప్రమాదాలకు గురై గాయపడిన ఘటనలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గోతులు పూడ్చాలని కోరాతున్నారు.

నులిపురుగుల నివారణతో ఆరోగ్యం

కలెక్టరేట్: నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని కలెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ అన్నారు. సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో నులిపురుగుల నివారణ గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 9న జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రతీ చిన్నారికి నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

తాగునీటిని పొదుపుగా వాడండి

బూర్జ: రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటిని వృథాగా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సర్పంచ్ కొరికాన వెంకటశివసాయి సీతారామరాజు అన్నారు. సోమవారం ఏపీ పేట పంచాయతీ పరిధిలో ఉన్న గోపీదేవిపేట గ్రామంలో ఇంటింటా కొళాయిలపై ప్రజలుకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ నాయుడు, ఐఈసీ జిల్లా కో-ఆర్డినేటర్ మురళీమోహన్, ఐఎస్ఏ జిల్లా కో-ఆర్డినేటర్ నాయుడు, కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

మేస్త్రీల సంఘ భవనం ప్రారంభం

సోంపేట: పట్టణంలోని మేస్త్రీసంఘ భవనాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరయా విజయ సోమవారం ప్రారంభించారు. సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎంపీపీ నిమ్మన దాసు, సర్పంచ్ నగిరి ప్రభావతి, శిలగాన భాస్కరరావు, పొడుగు కామేష్ తదితరులు ఉన్నారు.

'ఎస్పీ స్పందన'కు 29 వినతులు

శ్రీకాకుళం క్రైం: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 29 వినతులు వచ్చాయి. వీటిలో ఆస్తి తగాదాలపై రెండు, కుటుంబ కలహాలపై ఐదు, చీటింగ్‌పై ఆరు, పాత తగాదాలపై ఐదు, పౌర సంబంధాలపై ఆరు, ఇతర తగాదాలపై ఐదు వినతులు ఉన్నాయి. ఎస్పీ రాధికతో పాటు ఏఎస్పీ విఠలేశ్వరరావు పాల్గొని వినతులు స్వీకరించారు. అలాగే హోంగార్డుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన జీహెచ్ జగదీశ్వరరావునకు జిల్లా హోంగార్డులు అందరూ తమ ఒక్కరోజు వేతనం రూ.4.20 లక్షల నగదు చెక్కును ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. హోంగార్డు ఆర్ఐ కేవీ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల మల్లికార్జునుడికి తలపాగా నేత


తలపాగా నేస్తున్న నేత కార్మికులు

లావేరు: మండల కేంద్రం లావేరుకు చెందిన చేనేత కార్మికులు కాశిన వెంకటరమణ బ్రదర్స్ భక్తిశ్రద్ధలతో తలపాగను మగ్గంతో నేస్తున్నారు. తలపాగా పూర్తయిన తర్వాత తిరువీధి నిర్వహించి, మహాశివరాత్రి నాడు శ్రీశైలం తీసుకుని వెళ్లి స్వామివారికి సమర్పించనున్నట్టు చేనేత కార్మికులు వెంకటరమణ తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన

సోంపేట: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ప్రదర్శించారు. ఏవో బి.నర్సింహమూర్తి మాట్లాడుతూ.. ప్రకృతి ఉత్పత్తులు ఆరోగ్యకరమని అన్నారు. కార్యక్రమంలో యాంకర్ కుమారి, రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు, సీఆర్‌పీలు కృష్ణవేణి, పుష్పలత ఉన్నారు.

- **కంచిలి:** ప్రకృతి వ్యవసాయ పద్దతుల్లో పండించిన ఉత్పత్తులను సోమవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసి విక్రయించినట్టు మండల యాంకర్ శివానందం అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాదిన రామారావు, ఈవీ రమణ, అంపురం యూనిట్ ఐసీఆర్ పీఎస్ పుష్ప, రేవతీ రోహిణి, భవాని పాల్గొన్నారు.

ఎస్ఐగా మధుసూదనరావు

జి.సిగడాం: జి.సిగడాం ఎస్ఐగా వై మధుసూదనరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. వజ్రపుకొత్తూరు నుంచి ఇక్కడకి బదిలీపై ఆయన వచ్చారు. ఇక్కడ పనిచేసిన సామంతుల రామారావు వజ్రపుకొత్తూరు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదనరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

శ్రీకాకుళం క్రైం: ప్రజా సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తామని తహసీల్దార్ బీవీ రాణి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో పలువురు ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించి మాట్లాడారు. ప్రజలతో పాటు ఉద్యోగుల సమస్యలు కూడా తన దృష్టికి వచ్చాయని వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తామన్నారు.

షటిల్ పోటీల విజేతలు వీరే

కవిటి: కవిటిలోని ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి షటిల్ పోటీలు ఆదివార రాత్రితో ముగిశాయి. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని శ్రీకాకుళంకు చెందిన దత్త, ప్రవీణ్ జట్టు కైవసం చేసుకున్నారు. ద్వితీయ బహుమతి కవిటికి చెందిన శేషు, సోమేష్ జట్టు, తృతీయ బహుమతిని సోంపేటకు చెందిన మున్నా, తేజ జట్టు కైవసం చేసుకున్నారు. బెస్ట్ టీంగా వివేక్, ముకుంద పొందగా, ఆల్ రౌండర్‌గా సోమేష్ నిలిచారు. విజేతలకు జడ్పీ చైర్‌పర్సన్ పి.విజయ, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాల అంద జేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పి.శేఖర్, సర్పంచ్ పి.లక్ష్మణరావు, కె.ప్రకాష్, సభ్యులు పాల్గొన్నారు.

'మోసపోవడానికి సిద్ధంగా లేరు'

పొందూరు: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మోసపూరిత హామీలకు మోసపోవడానికి సిద్ధంగా లేరని టీడీపీ ఆమదాలవలస నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు, గోరింట మాజీ సర్పంచ్ చింతాడ కృష్ణ వాసుదేవరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసీపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బీసీలకు వైసీపీ ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీతోనే బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

గార: స్పందనలో వచ్చే వినతులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసీల్దార్ ఎం.శ్రీను సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో వీఆర్వోలు వారు పనిచేస్తున్న కేంద్రాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఈకేవైసీ, జనాభాగణన, వేగవంతం చేయాలన్నారు. డీటీ ప్రసాదరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

కంచిలి: వైసీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. సోమవారం మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జలంత్రకోటలో సచివాలయం, ఆర్‌బీకే భవనాలు, గోకర్ణపురం పంచాయతీలో ఆర్‌బీకే భవనాన్ని, విలేజ్ హెల్త్‌క్లినిక్, బొగాబెని పంచాయతీలో పాఠశాల భవనం, కొల్లూరు పంచాయతీ గుండాంలో పాఠశాల భవనాన్ని, కొల్లూరులో ఉపాధి పనులను ప్రారంభించారు.